# తంత్రి చెప్పిన కథ

రచన :
శ్రీ వి. వి. రమణమూర్తి.

స్టేట్ బాంక్ ప్రక్కగా ఒక ఫీయట్ కారు దూసుకుపోతుంది. కారు చీకటిగావున్న గాఢ అంధ కారంగావున్న, నిశ్శబ్ద వాతావరణం ఆవరించివున్న ఆ ప్రదేశంలో వణుకుతున్న కంఠంతో "సచ్చాను బాబోయ్" అన్న కేక అస్పష్టంగా వినిపించింది కారులో వున్న రామ్‌మోహన్‌కు.

"డ్రైవర్ ... స్టాప్...ఏంటా కేక రామోహన్ ఆతృతగా అడిగాడు.

"ఏం లేదండయ్యగారు ... ఎవర్తో ముసలి లాగుంది. మన కారు కిందే పడినట్టుంది మన దోవన మనం పోదామండి. చేరదీస్తే బోలెడు చికాకు లుంటాయండి" అంటూ డ్రైవర్ కారు స్పీడు పెంచబోయాడు.

"డ్రైవర్ ... చెప్తుంటే నీక్కాదూ ... చేరదీస్తే ఏం జరుగుతుందో నాకు తెల్సు. కార్ బ్రేక్ చెయ్ క్విక్" రామోహన్ అధికార పూర్వకంగా తెలియజేసాడు.

విధిలేక కారు బ్రేక్ వేసి, కారు క్రింద పడ్డ ముసలమ్మను కారులో కూర్చో బెట్టి తరువాత ఏం చేయాలి అన్నట్టు ముఖః పెట్టాడు డ్రైవర్, రామోహన్ వైపు చూస్తూ.

హాస్పిటల్‌కు పోనీ...ఈసారి రామోహన్ ఆజ్ఞాపిస్తున్నట్లు చెప్పాడు.

♦ ♦ ♦

"మిస్టర్ రామోహన్ ... ఈమెకు బ్లెడ్ ఎక్కువగా పోయింది. బ్లెడ్ బాంక్‌లో బ్లెడ్స్ ఏవీ ఈవిడ బ్లెడ్‌కు సరిపడలేదు. ఏం చెయ్యాలి అన్నదే ఆలోచిస్తున్నాను" అన్నారు డాక్టర్.

నా బ్లెడ్ టెస్ట్ చేసిచూడండి సరిపోతే ఎంత బ్లెడ్ కావాలో తీసి ఇవ్వండి అన్నాడు రామోహన్.

డాక్టర్ రామోహన్ బ్లెడ్ టెస్ట్ చేసి—

"మీ బ్లెడ్ మాచ్ అయింది, కానీ "అంటూ సంకోచించాడు డాక్టర్.

"ఏమిటంటి డాక్టర్ ... అంటూ ఆగి పోయి." ప్రశ్నించాడు రామోహన్.

"మీ బ్లెడ్ ఆనవసరంగా ఒక ముష్టిదాని కోసం వేస్ట్ చేయడం బాధగా వుందండి."

"డాక్టర్, లక్షాధికారి కయినా, బిక్షాధికారి కయినా ప్రాణం ప్రాణమే! నాకు అలాంటి బేదా లేమీ లేవు డాక్టర్! యుప్రొసీడ్. అని సాధారణంగా అన్నాడు రామోహన్.

చేసేదేమీ లేక రామోహన్ బ్లెడ్ ముసలమ్మకు సరిపడినంత తీసి ముసలమ్మను బ్రతికించాడు డాక్టర్.

♦ ♦ ♦

ముసలమ్మ కోలుకుంది. రామ్‌మోహన్ ఇంటికి వచ్చి కాళ్ళమీద పడి ఏడవటం మొదలు పెట్టింది. దేవుడిలా వచ్చి, మీ రక్తం ఇచ్చి నన్ను బతికించారు బాబూ, మీ రుణం ఎలా తీర్చుకోవాలో తెలియదు బాబూ, అంటూ జీర బోయిన గొంతుకతో బాబుగారూ! నేను దయసేత్తానండి అని అస్పష్టంగా, జీరబోయిన గొంతుకతో లేని బలం తెచ్చుకొని పలికింది.

"ఎక్కడికిపోతావిప్పుడు" జాలిగా ప్రశ్నించాడు. "ఎక్కడి కని సెప్పను బాబు! మాలాటోలి బతుకులు తెగిపోయిన గాలిపటం లాటిది బాబూ, ఎప్పుడు యెక్కడుంటామో, ఎప్పుడెక్కడ సత్తామో సెప్పలేం బాబూ,

ఏయమ్మ నాల్గు మెతుకు పడేత్తాదోనని వెతుక్కుంటూ పోతాం బాబూ. మగదిక్కు ఆడ దిక్కు లేని ఒంటి దాన్ని బాబు, దరమ పెబువులు గనక మీా రకత మిచ్చి నన్ను బతి కించారు. మీా మేలు ఈజన్మమలో మరవను బాబూ'' అంటూ బొంగురు గొంతుకతో రాను రాను అస్పష్టంగా ముసలమ్మ మాటలు గోచరించాయి.

ఆమె మాటలు విన్న రామోహన్ -

“ఆగు...నువ్వు ఎక్కడికీ వెళ్ళవద్దు. నాకు బోలెడు ఆస్తివుంది, అంతస్తువుంది. కాని అమ్మ అని పిలిచే అదృష్టం లేకుండానే చిన్నతనంలోనే అమ్మనూ, నన్నూ వేరు చేసాడా భగవంతుడు. మా అమ్మ నాకు నేనని తెలియని వయసులోనే మాయమయింది ఇప్పుడు నేను ఒంటరి వాడిని. ఈనాటి నుండి నీకు అభ్యంతరం లేకపోతే నాకు అమ్మవమ్మా నాకోరిక తీర్చమ్మా అంటూ ఆవే శంగా మాట్లాడుతూ ఆరాటపడుతున్నాడు.

ముసలమ్మ కళ్ళు ఆనంద బాష్పములతో నిండాయి. మనసు సంతోషంతో ఉప్పొంగి పోయింది. రామోహన్ కోరిక నిజం చేసింది. తనభిక్షాటనకు స్వస్తి అయింది. రామోహన్ తల్లిగా బాధ్యత వహించింది. ఆవిడే మహాలక్ష్మి.

మహాలక్ష్మి ఏమి చెప్పితే అది చేసి తీరేవాడు. బ్రాంది మానేయమంది, మానేసాడు. సిగరెట్ కాల్చడం మానేయమంది. మానేసాడు. ఆడ వాళ్ళతో షికారుకి వెళ్ళవద్దంది. మానేసాడు.

మహాలక్ష్మి ఏం చెప్పితే అది రామోహన్ చెయ్యడం కొందరికి అసూయ కలిగించింది. “ఆఫ్టరాల్...ఒక ముష్టిది...చెప్పినట్టు ఒక లక్షాధికారి వినడమా?...ఛీ...ఛీ...ఎంత అవ మానం'' అంటూ రామోహన్ చెవిన పడ వేసారు. రాను రాను మహాలక్ష్మి మాట అంటేనే చిరాకెత్తేది రామోహన్‌కు. ఒక రోజు తన విషయంలో జోక్యం చేసుకుందని ఆవిడ మీాద చెయ్యి కూడా చేసుకున్నాడు “తన మీాద అంత కక్ష వున్నపుడు తనెందుకు మోహన్ దగ్గరుండాలి'' అని అనుకున్న మహా లక్ష్మి కళ్ళలో మునపటి ఆనంద బాష్పాలు తొలగిపోయి దుఃఖముతో కన్నీరు చోటు చేసుకున్నాయి.

మహాలక్ష్మి దుఃఖముతో రామోహన్ ఇల్లు విడిచి బయలు దేరింది గమ్యం లేని చోటికి.

మహాలక్ష్మిపై చేయి చేసుకున్నాడు గాని మోహన్ మనసు పరి పరి విధాల బాధించ సాగింది. కళ్ళు రెండూ నులుముకుంటుం గతాన్ని నెమరి వేసుకున్నాడు. అదే తన తండ్రి చెప్పిన తన కథ. సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం దసరా పండగనాడు ఉత్సవాలు జరుగు తున్నాయ్. రంగనాథంగారు ఆ ఉత్సవాలను చూడాలని కుతూహలంగా కారులో బయలు దేరారు, మధ్యలో కారు క్రింద రెండేళ్ళ అబ్బాయి పడటం, ఆ అబ్బాయిని హాస్పిటల్‌లో చేర్పించి గాయాల్ని మాన్పించటం చేసారు కానీ ఆ అబ్బాయి అవతారాన్ని బట్టి ముష్టి వాళ్ళ తాలూకా అని అనుకున్నారు.

రంగనాథంగారికి పిల్లలెవరూ లేక పోవడంతో తనే ఆ అబ్బాయిని పెంచుకోవడం, తరువాత రెండేళ్ళకు రంగనాథం భార్య చని పోవడం జరిగాయి. రంగనాథంగారు పెంచు కున్న ఆ అబ్బాయే ఈ రామోహన్.

ఈ విషయం రంగనాథం గారు చనిపోయే ముందు రామోహన్‌కు చెప్పడం జరిగిన నాటి

# పెద్దల అభిప్రాయాలు

మనం ఎపుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఆశ నెరవేరినా నెరవేరక పోయినా మనిషిలో ఆశ చావదు.

—జాన్సన్.

సుఖంఅన్నది రెండుచక్రాలబండి. ఒకటి మనస్సు చైతన్యవంతంకావాలి. రెండు శారీరకమైన అనుభవంకావాలి. ఆ రెండు కలసినపుడే సుఖం లభిస్తుంది.

—హోంబోల్ఛ్.

ఒరుల ఔన్నత్యాన్ని సహించలేకపోవడం ఒకవిధంగా మనిషి నైతిక పతనాన్ని సూచిస్తుంది. తాను ఎంత మేధావి అయినా ఇతుర గొప్పదనాన్ని గుర్తించి, గౌరవించలేనివాడు మూర్ఖుడు.

—బెయిలీ.

బాధలను మరచిపోవడానికి ఏదైనా పని కల్పించుకొని చేయడం విస్కీకన్న మంచి ఫలితాన్నిస్తుంది.

—థామస్ ఎడిసన్.

కీర్తివల్ల, అధికారాన్ని మించిన శక్తి ఏర్పడుతుంది.

—బల్వర్.

తన లేమిని గుర్తించినవాడు దానికోరలు పీకివేయగలడు. కాని దారిద్ర్యం అనుభవిస్తూ గర్వప్రదర్శించే వ్యక్తి ఎపుడూ దరిద్రుడే.

—యల్. ఇ. లండన్.

స్వర్గమెక్కడో ఉన్నదనుకోవద్దు. ఈ ప్రపంచమే స్వర్గం. అనుకొని నీవు చేయగలిగిన దందా చేసుకో.

—కింగ్స్లీ.

భ్రాంతిని అతిక్రమించిడమే జ్ఞానం.

—జార్జి శాంతామన.

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించ కూడదు. అదే జీవితానికి ప్రధావ సూత్రం.

—టారెన్స.

ఒక మనిషిని హత్యచేయడంకన్న ఒకరి వ్యక్తిత్వాని హత్యచేయడం దారుణం. అందుకే కత్తికన్న నాలుక పదునైంది అంటారు.

—టి. ఎడ్వర్డ్.

ప్రజలను కొంతకాలం మోసగించవచ్చు. కొందరిని ఎల్లకాలం మోసగించవచ్చును. కాని అందరినీ ఎల్లకాలం మోసగించడం సాధ్యం కాదు.

—లింకన్.

డబ్బులేకపోయినా తృప్తిఉన్నవాడు ధనికుడు. సంపదలు ఉండి తృప్తి లేనివాడు దరిద్రుడు.

—డబ్ల్యు. షేక్స్పియర్.

---

నుండీ బీదల పైనా, ముష్టి వాళ్ళపైనా ఆదరణ, అభిమానం పెరగడం జరిగాయి. తనకి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. తను కూడా ఒకప్పుడు ముష్టివాడేనని. రంగనాధంగారు ఆదరించకపోతే తనుకూడా అడుక్కు తినవలసిన వాడని మహాలక్ష్మిని కొట్టినందుకు ఆవిడ ఎక్కడవున్నా కాళ్ళపై పడి "క్షమాపన చెప్పుకుందాం" అని మహాలక్ష్మి కోసం వెదకడం మొదలు పెట్టాడు. ఊరూ-వాడా, పల్లె-పట్నం అంతా గాలించాడు. కానీ ఫలితం లేకపోయింది.

మహాలక్ష్మిని చూడని మోహన్ నిరాశతో, దుఃఖముతో కుమిలిపోసాగాడు.